## డిప్యూటీ కలెక్టర్ కు మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సంగారెడ్డి జిల్లా నాయకుల సన్మానం.



తెలుగు జ్యోతి న్యూస్ 13 మే సంగారెడ్డి ప్రతీధి.

మహబూబ్ నగర్ డిప్యూటీ కలెక్టర్ కు ఘన సన్మానం. జహీరాబాద్ పట్టణానికి చెందిన డి ఏ కృష్ణ ఇవాంజి లైన్ గత సంవత్సరం గ్రూప్ వన్ అధికారిగా ఎంపికై మహబూబ్నగర్ జిల్లాలో డిప్యూటీ కలెక్టర్గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఒక ప్రైవేట్ ఫంక్షన్ కొరకు సంగారెడ్డికి వచ్చిన సందర్భంగా మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో ఘనంగా శాలువాలతో మరియు మెమొంటో తో సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్ కృష్ణ అవేంజ్ లయన్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎం ఈ ఎఫ్ జిల్లా నాయకులు జైపాల్, అమృత్ ,మారుతి, విజయానంద్ ,దుర్గయ్య ,జైపాల్, కే చంద్రశేఖర్ ,చంద్రయ్య ,వరప్రసాద్, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెద్దాపురం దుర్గయ్య, మరియు హర్షిని, వర్షిని లు పాల్గొన్నారు.

## సదాశివపేట పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన లు చేసిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**టీజీఐఐ సీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి**





తెలుగు జ్యోతి న్యూస్ 13 మే సంగారెడ్డి ప్రతినిధి.

సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సదాశిపేట మున్సిపాలిటీకి ఇప్పటివరకు కొత్త నిధులు వచ్చింది లేదు తెచ్చింది లేదు అని అన్నారు. సదాశివపేట మున్సిపాలిటీలో టి యు ఎఫ్ ఐ డి సి కింద 12 కోట్ల 80 లక్షల అభివృద్ధి పనులను ప్రారంభించడం జరిగిందని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తెలిపారు. బుధవారం సదాశివపేట పట్టణంలోని పలు అభివృద్ధి పనులకు టీజీఐఐసి చైర్పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి తో కలిసి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సదాశివపేట మున్సిపాలిటీకి ఇప్పటివరకు కొత్త నిధులు వచ్చింది లేదు తెచ్చింది లేదు అంటూ విమర్శించారు. 2018లో గత ప్రభుత్వం టి యు ఎఫ్ ఐ డి సి ద్వారా మంజూరు చేసిన పనులను 2023 లో కొత్త మార్పులతో అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రూపాలు 20 కోట్ల నిధులు మంజూరు చేయగా, ప్రస్తుత ప్రభుత్వం కొత్త మోడిఫికేషన్ చేసి పనులు ప్రారంభించింది అన్నారు. గతంలో మూడుసార్లు టెండర్లు పూర్తయినప్పటికీ కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో పనులు నిలిచిపోయాయని గుర్తు చేశారు. ఇకపై పనులు నాణ్యతతో వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కాంట్రాక్టర్లు పనులు పూర్తి చేయాలని సూచించారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియని అవసరానికి అనుగుణంగా మరికొన్ని పనులు ఎస్ డి ఎఫ్ లో రద్దు అయ్యాయని ఆ పనులను కూడా తిరిగి మంజూరు చేయాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా పట్టణాభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. పంతాలకు పట్టింపులకు పోకుండా అభివృద్ధి పనులు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మున్సిపల్ కమిషనర్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## చందాపూర్ లో ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశాలు ప్రారంభించిన టీజీఐఐ సీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి.

తెలుగు జ్యోతి న్యూస్ మే 13 సంగారెడ్డి ప్రతినిధి.



సంగారెడ్డి జిల్లా, సదాశిపేట మండలంలో చందాపూర్ గ్రామంలో ఇంద్రమ్మ ఇంటి గృహప్రవేశం కార్యక్రమానికి హాజరైన టీజీఐ ఐసీ చైర్మన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి హాజరై ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ గడీల రామ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చాట్ల సిద్ధన్న, మండల పార్టీ అధ్యక్షుడు ఒగ్గు శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ పట్లోళ్ల మల్లేశం, హౌసింగ్ ఏఈ రేష్మ, పంచాయతీ సెక్రెటరీ మండల నాయకులు బింబాదర్ చారి, బాబు, గ్రామ పెద్దలు రాములు మృత్యుంజయ ,అరవింద్, కాసిం యాదయ్య, భాను ,వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. లబ్ధిదారులు ఎస్ మౌనిక, నాగేష్ దంపతులు మాకు ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడం చాలా సంతోషంగా ఉంది అని తెలిపారు.

## చేగూర్‌లో భక్తి పారవశ్యం.. వైభవంగా ఆంజనేయ స్వామి ప్రాణ ప్రతిష్ట మహోత్సవం మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక పూజలు





తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి మే 13

నందిగామ మండలం చేగూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో విగ్రహ ప్రాణ ప్రతిష్ట, నవగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర క్రీడలు మరియు పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని, భక్తి భావన సమాజంలో సానుకూల మార్పులకు దోహదపడుతుందని అన్నారు. గ్రామాల్లో దేవాలయాల అభివృద్ధి ద్వారా సాంప్రదాయాలు, సంస్కృతి పరిరక్షణ జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమానికి హాజరైన మంత్రికి మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, మాజీ ఎంపీపీ ప్రియాంక గౌడ్ దంపతులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికి సత్కరించారు. అంతకుముందు షాద్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రభుత్వ క్యాంపు కార్యాలయానికి






చేరుకున్న మంత్రికి మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందే మోహన్ ముదిరాజ్ తదితరులు స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యేతో కలిసి చేగూర్ గ్రామానికి చేరుకుని ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మంచనపల్లి ప్రియాంక, శివశంకర్ గౌడ్ దంపతులు మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం, ఉపసర్పంచ్ ఆవుల శివశంకర్, వార్డు సభ్యులు భాస్కర్ గౌడ్, సోలిపేట శ్రీనివాస్, కావలి భీమయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట్ చారి, సర్పంచులు బుగ్గ సాలయ్య, గొల్లపల్లి అశోక్, కొమ్ము కృష్ణ, పబ్బయి శ్రీశైలం, మాజీ సర్పంచ్ వీరేందర్ గౌడ్, సతీష్ పటేల్, కుమారస్వామి గౌడ్, సుదర్శన్ గౌడ్, కృష్ణారెడ్డి, కౌన్సిలర్ రాజు నాయక్, పెంటయ్య, మురళీమోహన్, అప్పి, సాదిక్, ముబారక్ అలీఖాన్, సయ్యద్ ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

## చేగూర్‌లో ఆంజనేయ స్వామి ఆలయ మహోత్సవానికి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ మంత్రి హరీష్ రావు, పాల్గొన్న ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి





**సన్మానించిన చేగూర్ మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విట్టల్ ముదిరాజ్,**

తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి మే 13

నందిగామ మండలం చేగూర్ గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మరియు నూతన దేవాలయ ప్రారంభోత్సవ మహోత్సవం భక్తుల సందడితో వైభవంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు, మాజీ హోం శాఖ మంత్రి మహ్మద్ అలీ, మాజీ ఎక్సైజ్ శాఖ మంత్రి పి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు వై అంజయ్య యాదవ్, జైపాల్ యాదవ్, నరేందర్ రెడ్డి, హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ మంత్రులు మాజీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీ పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి కూడా పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తి వాతావరణం నెలకొనగా, భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కేశంపేట్ మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్, చేగుర్ ఉమ్మడి గ్రామ సర్పంచులు జెట్ట కుమార్ కుర్మా, మాజీ సర్పంచ్ బండి నీలమ్మ రాజు, చేగుర్ టిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు బంటారం మల్లేష్ గౌడ్, షాద్నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, కొత్తూరు మున్సిపల్ మాజీ చైర్మన్ లావణ్య దేవేందర్ యాదవ్, కొత్తూరు మాజీ జెడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడంపల్లి శ్రీనివాస్ గౌడ్, వంకాయల నారాయణరెడ్డి, వెంకట్ రెడ్డి, వడ్డే బాలయ్య, జెట్ట రమేష్, కడాల శ్రీశైలం, చేగుర్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు పెబ్బే శేఖర్, ఆర్ శివకృష్ణ గౌడ్, పెట్రోల్ బంక్ రమేష్, జంగయ్య, ఆర్ విజయ్ గౌడ్, గారెల జంగయ్య, సోలిపేట వేణు గౌడ్, వడ్డే రవి, సాయి, టిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీపీలు జడ్పిటిసిలు మాజీ ఎంపిటీసీలు మాజీ సర్పంచులు మాజీ ఉపసర్పంచ్లు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు మాజీ వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి నేత నర్సింగ్ గౌడ్ జన్మదిన వేడుకలు..



తెలుగుజ్యోతి, ఆర్ సీ పురం మే 13:

బిజెపి అర్సిపురం డివిజన్ ప్రెసిడెంట్ నర్సింగ్ గౌడ్ జన్మదిన వేడుకలను బుధవారం రోజు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నేత టెలికాం బోర్డ్ మెంబర్. బైండ్ల కుమార్, శ్రీమతి.కే.సుజాత , బిజెపి సీనియర్ నేత (మాజీ జిల్లా మహిళా మోర్చా, దిశ కమిటీ సభ్యులు), పటాన్ చేరు 113వ డివిజన్ గౌతం నగర్ భూత్ అధ్యక్షులు చిట్ల కుందన్ ముదిరాజ్ , సరస్వతి, పద్మ , పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువా లతో సత్కరించి, పూల బోకెలను అందించి పుట్టినరోజు సందర్భంగా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## కొమ్ములలో రెడ్డి చికెన్ సెంటర్ ప్రారంభోత్సవం.

తెలుగు జ్యోతి న్యూస్ మే 13 సంగారెడ్డి ప్రతినిధి.





వ్యాపారంగంలో యువత ముందడుగు వేయాలని బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలో యువకుడు పోవచ్చు గారి సాయి కిరణ్ రెడ్డి ఏర్పాటు చేసిన రెడ్డి చికెన్ సెంటర్ ను మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ తో కలిసి చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిథులలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రమేష్, కుమార్ గౌడ్ పి ఎస్ సి ఎస్ చైర్మన్ నంద్యాల ,విష్ణువర్ధన్ రెడ్డి మాజీ సర్పంచ్ ,నరసింహ రెడ్డి అనంతారం సర్పంచ్, కొమ్ము శీను ఉపసర్పంచ్, ఆదిరెడ్డి నాయకులు వెంకటరామిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, హుస్సేన్ ,సదానంద రెడ్డి బాల్రెడ్డి, రవీందర్ రెడ్డి ,సుధాకర్ రెడ్డి ప్రవీణ్ రెడ్డి ,రామ్ రెడ్డి సావన్ పాల్గొన్నారు

## వివా వేడుకలు నూతన గృహప్రవేశం వేడుకల్లో రాజేశ్వరరావు దేశ్ పాండే పాల్గొన్నారు.

తెలుగు జ్యోతి న్యూస్ మే 13 సంగారెడ్డి ప్రతీనిధి.



సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి, నియోజకవర్గం పలు వివాహ వేడుకల్లో, గృహప్రవేశం వేడుకల్లో రాజేశ్వరరావు దేశ్ పాండే పాల్గొన్నారు. సదాశివపేట పట్టణం ,సంగారెడ్డి పట్టణంలో పలు వివాహ వేడుకల్లో, నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ రాజేశ్వరరావు దేశ్ పాండే.

## హనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్న పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి మే 13:**

హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని హాఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని మాధినాగుడా రామకృష్ణ నగర్ కాలనీలో ఘనంగా నిర్వహించిన హనుమాన్ శోభాయాత్రలో పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాజా మాజీ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి శోభాయాత్రలో పాల్గొన్నారు. భక్తి శ్రద్ధలతో సాగిన ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, యువత భారీగా పాల్గొని జై శ్రీరామ్, జై హనుమాన్ నినాదాలతో ప్రాంతాన్ని మార్మోగించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్, లక్ష్మారెడ్డి, ప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి తదితరులతో పాటు అనేక మంది భక్తులు పాల్గొన్నారు.

## మానసిక ఆందోళనకు గుర్రై ఆత్మహత్య చేసుకున్న చైతన్య కాలేజీ విద్యార్థి

**మాదాపూర్ శ్రీ చైతన్య కాలేజీ విద్యార్థి మృతి పై విద్యార్థి సంఘాల ఆగ్రహం**

**తెలుగుజ్యోతి, మాదాపూర్ మే 13:**



హైదరాబాద్ మాదాపూర్‌లోని శ్రీ చైతన్య ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ కాలేజీలో విద్యార్థులపై తీవ్ర ఒత్తిడి తీసుకువస్తున్నారని అఖిల భారత విద్యార్థి ప్రజాతంత్ర సమైక్య రాష్ట్ర అధ్యక్షులు పల్లె మురళి ఆరోపించారు. ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు పూర్తయ్యాక కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే విద్యార్థులను కాలేజీకి రప్పించి బలవంతంగా సెకండియర్ తరగతులు నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ విధమైన ఒత్తిడి కారణంగా విద్యార్థులు మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇటీవల ఒక విద్యార్థిని తీవ్ర మానసిక ఆందోళనకు గుర్రై ఆత్మహత్య చేసుకుంది , గత మూడు రోజులుగా విద్యార్థిని అనారోగ్యంతో ఉన్నప్పటికీ కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వలేదని ఆరోపించారు. కాలేజీ యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి కారణంగానే ఈ విషాదం చోటుచేసుకుందని విద్యార్థి సంఘ నాయకులు పేర్కొన్నారు. శ్రీ చైతన్య ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ , నారాయణ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ వంటి కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యార్థులపై పెరుగుతున్న ఒత్తిడిని ప్రభుత్వం నియంత్రించడంలో విఫలమైందని పల్లె మురళి విమర్శించారు.సమ్మర్ సెలవుల్లో క్లాసులు నిర్వహిస్తున్న కాలేజీలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన ఆయన, ఈ ఘటనపై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## కోనాపూర్ మాజీ సర్పంచ్ వసంత శివ నాగప్ప పాటిల్ కు నివాళులర్పించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్.

**తెలుగు జ్యోతి న్యూస్ మే 13 సంగారెడ్డి ప్రతినిధి.**



గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన కోనాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ శ్రీమతి వసంత శివ నాగప్ప పటేల్ మరణ వార్త తెలుసుకున్న సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ వారి సకుమానికి వెళ్లి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి భగవంతుడు మనోధయాన్ని తెలియజేయాలని భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని దించాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా గతంలో ఆమె సర్పంచిగా పనిచేసిన సమయంలో గ్రామ అభివృద్ధికి చేసిన సేవలను గ్రామస్తులు, పార్టీ నాయకులతో కలిసి గుర్తు చేసుకున్నారు. ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తోపాటు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడిల సుధీర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పెద్ద గొల్ల ఆంజనేయులు, సీనియర్ నాయకులు మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు అమరేందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు నరసింహులు, మాజీ సర్పంచ్ సంగమేశ్వర్, నాయకులు మురళి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న సంగారెడ్డి ఎమ్మెల్యే తనయుడు చింతా సాయినాథ్.

**తెలుగు జ్యోతి న్యూస్ మే 13 సంగారెడ్డి ప్రతినిధి.**



సంగారెడ్డి నియోజకవర్గంలో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్న సంగారెడ్డి ఎమ్మెల్యే తనయుడు చింతా సాయినాథ్ బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు పలు వివాహ వేదికలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. వివాహ వేడుకల్లో పాల్గొన్న చింత సాయినాథ్ నూతన దంపతులు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఖానామెట్‌లో అసైన్డ్, యూఎల్‌సి భూముల అక్రమాలపై

# విచారణ కోరుతూ వినతి

**ఏ స్సీ , బీసీ , మైనారిటీ వర్గాలకు చెందిన భూములపై ఆక్రమణల ఆరోపణలు**

**అమర్నాథ్ రెడ్డి మరియు అనుచరులపై గ్రామస్థుల ఆరోపణ**

**కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురైనట్లు సమాచారం**

**కొందరు రెవెన్యూ అధికారుల సహకారం ఉందని ఆరోపణ.. సమగ్ర విచారణ జరిపించాలని ప్రభుత్వానికి వినతి**

**అసలు లబ్ధిదారులకు భూములు తిరిగి అప్పగించాలని డిమాండ్.. ప్రభావశీలులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని**

శేరిలింగంపల్లి మండలం ఖానామెట్ గ్రామంలో ప్రభుత్వ భూముల ఆక్రమణల వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఎస్సీ, బీసీ, మైనారిటీ వర్గాల కోసం కేటాయించిన అసైన్డ్ భూములు మరియు అర్బన్ ల్యాండ్ సీలింగ్ పరిధిలోని భూములు అక్రమంగా ఆక్రమించబడుతున్నాయని గ్రామస్థులు ఆరోపిస్తూ ప్రభుత్వాన్ని ఆశ్రయించారు. గ్రామానికి చెందిన సయ్యద్ షకీల్, సయ్యద్ అజమ్, సయ్యద్ థౌఫిక్, రామకృష్ణ తదితరులు చేసిన ఫిర్యాదులో, 1961లో బలహీన వర్గాలకు కేటాయించిన భూములను చట్ట ప్రకారం ఇతరులకు బదిలీ చేయరాదని పేర్కొన్నారు. అయినప్పటికీ ప్రస్తుతం ప్రభావశీలులు ఆ భూములను అక్రమంగా స్వాధీనం చేసుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఫిర్యాదు చేస్తున్న వారిలో కొందరు అసలు లబ్ధిదారుల వారసులేనని, ఖానామెట్ గ్రామ ప్రజలు మరియు సామాజిక కార్యకర్తలు కలిసి ప్రజాహిత దృష్ట్యా ఈ అంశాన్ని వెలుగులోకి తీసుకొస్తున్నట్లు తెలిపారు. అమర్నాథ్ రెడ్డి అనే వ్యక్తి తన అనుచరులతో కలిసి భారీ స్థాయిలో అసైన్డ్ మరియు యూ ఎల్ సి భూములను ఆక్రమిస్తున్నాడని ఆరోపించారు. కోట్ల రూపాయల విలువైన భూములు అక్రమ ఆక్రమణలకు గురవుతున్నాయని పేర్కొన్నారు. సంబంధిత భూములను రక్షించి అసలు హక్కుదారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా, కొందరు రెవెన్యూ అధికారులు, ముఖ్యంగా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ స్థాయిలో ఉన్న సిబ్బంది ఈ అక్రమ నిర్మాణాలకు సహకరిస్తూ ఆర్థిక లాభాలు పొందుతున్నారని కూడా ఆరోపించారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపితే తగిన ఆధారాలు సమర్పించేందుకు సిద్ధంగా ఉన్నామని ఫిర్యాదుదారులు తెలిపారు.

ఇప్పటివరకు ఈ అంశంపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోకపోవడం ఆశ్చర్యకరమని వారు విమర్శించారు. సాధారణ ప్రజలకు మాత్రం నోటీసులు జారీ చేస్తూ, ప్రభావశీలులపై చర్యలు తీసుకోకపోవడం వివక్షాత్మక వైఖరిగా ఉందన్నారు.

ఈ నేపథ్యంలో ఖానామెట్ గ్రామంలోని అసైన్డ్ మరియు యూ ఎల్ సి భూముల అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అలాగే అసలు లబ్ధిదారులకు భూములను తిరిగి అప్పగించాలని ఫిర్యాదుదారులు ప్రభుత్వాన్ని కోరారు.



